# తాషా వాయిద్యం

ఏక నేత్రే రుద్ర శబ్దం
దిగాష్ట మహేశ్వర:
శబ్దంచ లోకేణాం
ఆది మూర్తి । తాషహా

శివపార్వతుల కళ్యాణ సమయంలో నారద తుంబురులు శివుని ఢమరుకాన్ని రెండుగా చేసి ఆ ఢమరుకాన్ని తాషావాయిద్యంగా ఉపయోగించారని ఒక కథ. ఇదే తాషా వాయిద్యాని భేరీగా కూడా యిప్పడు ఉపయోగిస్తున్నారు. ఈ వాద్యానికి ఎడమ, కుడి తేడా లేదు. ఒకే కన్నుతో కట్టుబడి ఉంటుంది. మట్టితో తయారుచేసిన కుండతో తయారు చేయబడి ఉంటుంది. మహేశ్వరునికి యిష్టమైన పేకబెత్తం కర్రతో



వాయించబడుతుంది. ఈ వాద్యానికి తళాలు (1) ధృవతాళం (2) మచ్చుతాళం (3) రూపక తాళం (4) జంపెతాళం (5) త్రిపుట తాళం (6) ఆది తాళం (7) ఏకతాళము. జతులు (1) శతురశ జాతి (2) తిశ్రజాతి (3) మిశ్రజాతి (4) ఖండజాతి (5) సంకీర్ణజాతులను లయబద్ధంగా వాయించుటకు అనువైన వాద్యం.

ఈ వాద్యాన్ని వివాహాది శుభకార్యాలలో, అమ్మవారి జాతరలలో, వీరభద్రుని ఉత్సవాల్లో, ఊరేగింపులకు తప్పక ఉపయోగిస్తారు. ఈ వాద్య కళాకారులు ఎక్కువ (1) మంగలి (2) చాకలి (3) కుమ్మరి (4) దూదేకుల సాయిబుల కులాలలో ఉన్నారు. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలలో తెలంగాణా జిల్లాలో ఉన్నారు. తెలంగాణా జిల్లాల్లో బోనాలపండుగలప్పడు ఈ వాద్యం తప్పక వాయిస్తారు. యువకులు ఈ కళను అభ్యసించుటకు ఉత్సాహం చూపుచున్నారు మరియు నేర్చుకొని ఈ విద్యతో జీవన భృతిని పొందుచున్నారు.